Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 243 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :243 | శనివారం 30 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4

# పవర్ యత్నాలు



## జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడు రోజుల పాటు విశాఖ నగరంలోనే

## జనసేన హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన తర్వాత తొలిసారి ఇంత భారీ స్థాయిలో సమావేశాలు

## పార్టీ శ్రేణులు ఈ సమావేశం కోసం ఆసక్తిగా ఎదురు

## పార్లమెంటు నియోజకవర్గానికి పది మంది చొప్పున ముఖ్య నేతలతో కూడా పవన్ కల్యాణ్ సమావేశం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్టణం**

జనసేన మూడు రోజుల పండగకు కొనసాగుతోంది. విశాఖ నగరం ఇందుకు వేదిక అయింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడు రోజుల పాటు విశాఖ నగరంలోనే ఉండనున్నారు. జనసేన హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన తర్వాత తొలిసారి ఇంత భారీ స్థాయిలో సమావేశాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం పూర్తి కావడంతో పాటు పార్టీ శ్రేణులు, నేతల్లో నెలకొన్న నైరాశ్యం పారదోలేందుకు పవన్ కల్యాణ్ ఈ సమావేశాల నుంచి ప్రయత్నించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ శ్రేణులు ఈ సమావేశం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ సమావేశాల నుంచి ఏం సందిస్తారన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకునే ప్రయత్నం పవన్ కల్యాణ్ చేయనున్నారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో వాటి ప్రభావం ఎంత మేరకు ప్రజల్లో ఉందన్న అంచనాలకు కూడా ఈ సమావేశం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. పార్టీ అంతర్గత విషయాలపై కూడా పవన్ కల్యాణ్ పార్టీ నేతలలో చర్చించనున్నారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గాల్లో కూటమి పార్టీల నేతల మధ్య సఖ్యత, సమన్వయం, సహకారం గురించి అడిగి తెలుసుకోనున్నారు. పదవుల విషయాన్ని పక్కన పెడితే అధికారుల తీరు గురించి కూడా ఆరా తీయనున్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి పది మంది చొప్పున ముఖ్య నేతలతో కూడా పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. ముఖాముఖి నిర్వహించే ఈ కార్యక్రమంలో 25 పార్లమెంటు నియోజకవర్గాల నుంచి నేతలు పాల్గొంటారు. వారితో నియోజకవర్గాల్లో కూటమి పరిస్థితితో పాటు విపక్ష వైసీపీపై ఎలాంటి అభిప్రాయం ఉందన్న విషయాన్ని కూడా పవన్ కల్యాణ్ తెలుసుకోనున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి అవసరమైన సలహాలు, సూచనలు కూడా తీసుకుంటారు. అలాగే పార్టీ ఎమ్మెల్యేలతో జరిగే సమావేశాల్లో గత ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీలు పెండింగ్ లో ఉన్నవాటిపై కూడా పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలతో చర్చించనున్నారు. ప్రధానమైన హామీల పరిష్కారానికి అవసరమైన నిధులు విడుదల చేయడానికి ఆయన ఈ సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలుపు దిశగా పయనింప చేయడానికి పవన్ కల్యాణ్ ఈ ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తుంది.



## ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా

# తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర సచివాలయంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్


**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

వచ్చే ఏడాది జూన్ 5వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. ఇందులో భాగంగానే రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఈనెల 15వతేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ఈప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ తాగునీటి బాటిళ్ళ స్థానే స్టెయిన్ లెస్ స్టీల్,గాజు సీసాలతో సురక్షిత తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం - మిగతా3లో

## వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా

# ఏపీని తీర్చిదిద్దుతా

- మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో పెట్టుబడి అవకాశాలు
- విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు
- వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది
- ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉంది
- భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తోంది




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను ఈ రంగాల్లో సాధిస్తామని సీఎం పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ - మిగతా3లో



## ‘ఓటు చోరీ’తోనే నాడు ఓడిపోయా..

- సిద్ధరామయ్య సెల్ఫ్ గోల్!
- “1991లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయా
- ఆ ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే ప్రతికూల ఫలితం వచ్చింది



## ఏమాత్రం సిగ్గున్నా క్షమాపణలు చెప్పాల్సిందే

- “రెండు రోజుల కిందట జరిగిన ఘటన..ప్రతీ ఒక్కరినీ బాధించింది
- మోదీ తల్లి ఒక పేద కుటుంబంలో విలువలతో బిడ్డలను పెంచింది
- అలాంటి తల్లి జీవితాన్ని అవమానించడాన్ని భారతీయులెవరూ సహించలేరు
- రాజకీయ జీవితంలో ఇంతకన్నా దిగజారుడు తనం ఇంకొటి లేదు

# అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఏఐ వినియోగం

## నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీలో చార్టర్డ్ ఎకౌంటెంట్లు భాగస్వాములు కావాలి

## నాలుగేళ్లలో విశాఖ రూపురేఖలు మార్చుతాం

## చార్టర్డ్ అకౌంటెంట్లకు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ పిలుపు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

అసెంబ్లీ సమావేశాల్లో అర్థవంతమైన చర్చల కోసం ఏఐని వినియోగిస్తామని ఐటి, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఐసిఎఐఆధ్వర్యాన అర్థసమృద్ధి – 2025 పేరిట వైజాగ్ కన్వెన్షన్స్ లో శుక్రవారం జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతత్వంలో ఎపి లోని కూటమి ప్రభుత్వం నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీని నిర్మిస్తోంది. ఈ ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు కంట్రిబ్యూటర్లుగా మాత్రమే కాకుండా మార్గదర్శకులుగా నిలవాలి. ప్రతి పారిశ్రామిక విప్లవానికి రెండు పార్శ్వాలు ఉంటాయి, ప్రతి పారిశ్రామిక విప్లవం కొత్త అవకాశాలను సష్టిస్తుంది, గతంలో ఐటి విప్లవం వచ్చినపుడు భారతదేశం అత్యధికంగా లబ్ధిపొందింది, అదేతరహాలో ప్రస్తుతం ఎఐ విప్లవంతో లబ్ధిపొందబోతున్నాం. రాజకీయ పార్టీగా మేం డిజిటల్ లైబ్రరీ, విశ్లేషణాత్మక - మిగతా3లో



## అందుకు భారత్-చైనా కలిసి పని చేయాలి

- ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రపంచ ఆర్థిక క్రమానికి ఓ స్థిరత్వాన్ని తీసుకురావాలంటే ఇరుదేశాలు ముందడుగు వేయక తప్పదు
- భారత్–చైనాల మధ్య బలపడనున్న స్థిరమైన, స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి



డాక్టర్ వైయస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా

## జాతీయ క్రీడా దినోత్సవం,తెలుగు భాషా దినోత్సవం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**
డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజు తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డా. అన్నపూర్ణ శారద విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించు కొని ఈరోజు తెలుగు భాష దినోత్సవం జరుపుకున్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ వ్యవహారిక భాష ప్రాధాన్యత ప్రస్తుత సమాజానికి ఎంత ఉందో తెలియజేశారు. అలాగే సమాజంలో ఉన్న అనేక అంశాలను అధ్యయనం చేయడానికి వ్యవహారిక భాష ఎలా ఉపయోగపడిందో ఉదాహరణలతో సహా వివరించారు తెలుగు అధ్యాపకులు డా.కె.భీమ మోహనరావు, క్రీడలు మానసిక వృద్ధికి శారీరిక పటుత్వానికి ఎలా దోహదపడతాయో కళాశాల వ్యాయామ అధ్యాపకులు డా. ఏ.సి. భరణినాథరెడ్డి వివరించారు. వేదికను అలంకరించి అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. ప్రసన్నలత, ఐక్యూ ఎసి కోఆర్డినేటర్ డా. వెంకటేష్, అకాడమిక్ ప్రిన్సిపల్ డా. ప్రభాకర్ రావు విద్యార్థులను ఉద్దే శించి ప్రసంగించారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులు తమ ఆలోచనను సహ విద్యార్థులతో పంచుకున్నారు. వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు బహుమతులు పొందారు.

## తెలుగు భాషను బతికించుకుందాం

తెలుగులోనే మాట్లాడుకుందాం

తెలుగు వెలుగులను నలుదిశలా ప్రసరింపజేద్దాం

బి.సీ.ఎన్ విద్యాసంస్థల చైర్మన్ డా. బి.సి.నాగరాజ్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**
కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో తెలుగు బాషాదినోత్సవంను ఆగస్టు 29న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ డా.బి. సి.నాగరాజ్ ముఖ్యఅతిధిగా పాలొన్నారు. ఆయన మాట్లాడుతూ "దేశ భాషలందు తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవ రాయలు చేత పొగడబడిన మనతెలుగు భాష దినోత్సవం ను ప్రతి యేటా ఆగస్టు 29న జరుపుకొంటామని, శుక్రవారం రోజు తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి అయన తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను గౌరవించటానికి.. ఆయన జయంతి నాడు తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. తెలుగు భాషకు సరికొత్త వెలుగులు నింపిన మహనీయుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులని తెలిపారు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి అంజలిఘటించారు. తెలుగును "ది ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని పిలుస్తామని, ఎందుకంటే 16వ శతాబ్దపు ఇటాలియన్ యాత్రికుడు నికోల్ డి కాంటి, ఇటాలియన్ భాష వలె తెలుగు భాష కూడా అచ్చులతో ముగుస్తుందని కనుగొన్నారని తెలిపారు. ఇంటర్నేషనల్ ఆల్ఫాబెట్ అసోసియేషన్ 2012లో భాష యొక్క లిపిని ప్రపంచంలోనే 2వ ఉత్తమమైనదిగా ఎంచుకుంది ఈ సందర్భంగా గుర్తుచేసారు.విద్యార్థులు తెలుగు బాషా పై ఆసక్తి పెంచుకోవాలని, తెలుగులోనే వీలైంతవకు మాట్లాడాలని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం చదివే పిల్లల్లో చాలా మంది తెలుగు కంటే ఇంగ్లీష్ బాగా మాట్లాడగలుగుతున్నారని, తెలుగు చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వారికి కష్టంగా ఉంటోందిని,ఇది ప్రమాదక రమైన అంశం అని తెలిపారు. దీని వల్ల తరాలు మారుతూ ఉంటే... తెలుగు భాష ప్రాధాన్యం తగ్గిపోయే ప్రమాదం ఉంటుందిని ఎంతైనా మాతృభాష తల్లి లాంటిదిని, దాన్ని దూరం చేసుకోకూడదని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా".ఎస్. సుధాకరబాబు, వైస్ -ప్రిన్సిపాల్ డా "ఎస్.భాస్కరన్, ఆర్ డి డైరెక్టర్ డా.జి.ఎన్. కోదండ రామయ్య, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రమ్మె ఆఫీసర్ ఎంఆర్. జె.మాధవన్, ఎన్ఎస్ ఎస్ కోఆర్డినేటర్ గంగాధరం, విభాగాధి పతులు, అధ్యాపకులు, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా

## తెలుగు భాషా దినోత్సవం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**
కుప్పంప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యవహారిక భాష ఉద్యమకారుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రధానాచార్యులు డా "కె.వి.చిదంబరం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అను నినాదాన్ని కృష్ణదేవ రాయులు శ్రీడా కుళాంధ్ర మహావిష్ణువు చేత పలికిం చారని గుర్తు చేశారు. పాశ్చాత్య దేశస్టు డైన సీపీ బ్రౌన్ సైతం తెలుగు భాషపై మక్కువ పెంచుకుని వేమన సాహిత్యంలోని భాషా ఔన్యత్యా న్ని కీర్తించి దశ దిశలా వ్యాప్తి చేశారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక సైనికుడి తరహాలో మాతృ భాష తెలుగు గొప్పద వాన్ని అందరికీ చాటాలన్నారు. అధికార భాషగా ఉన్న తెలుగును మరువ రాదని, అమ్మపాలు కమ్మదనం తెలుగు భాషలో ఇమిడి ఉందన్నారు. ఘనమైన తెలుగు దనాన్ని రాబోయే తరాలకు ఘన చరిత్రగా అందించాల్సిన బాధ్యత ఈ తరంపై ఉందన్నారు. అలాగే తెలుగు విభాగాధిపతి డా. ఏ చంద్రబాబు మాట్లాడుతూ ఎన్ని భాషల్లో ప్రావీణ్యం సంపా దించి నా మాతృభాషను మరువ రాదని చెప్పారు. పాశ్చాత్య సంస్కృతి, భాషల మోజులో తమ మాతృభాషలో మాట్లాడం నామోషీగా భావించే రోజులు వచ్చా యని ఆవేదన వ్యక్తం చేశారు. గ్లోబలైజేషన్ దెబ్బకు మాతృభాష ఉనికి ప్రమాదంలో పడిందని అన్నారు. పొరుగు, రాష్ట్రాల వారితో పోల్చితే తెలుగు వారికి సొంత భాషపై మమకారం తక్కువని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వి. నారాయణ మూర్తి, డా కె మాధవి, డా నాగరాజు, డి ఈశ్వరాచారి, డా అపర్ణా దేవి ,ఎన్ శ్రీనివాసులు, రవికుమార్ తదితర అధ్యాపక అధ్యాపకేతరులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నరు.

## హాకింగ్స్ పాఠశాలలో తెలుగు భాషా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు








**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**
వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి గారి జయంతిని పురస్కరించుకొని స్థానిక హాకింగ్స్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా గిడుగు వారి చిత్రపటానికి పాఠశాల యాజమాన్య సభ్యులు, తెలుగు భాషోపాధ్యాయులు నివాళులర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల వ్యవస్థాపకులు హెచ్.జ్ మాట్లాడుతూ కేవలం పండితులకు మాత్రమే అర్థమయ్యే గ్రాంధిక భాషను వ్యవహారిక భాషగా మార్చిన ఘనత గిడుగు రామ్మూర్తి గారిదని తెలిపారు. వ్యావహారిక భాషోద్యమంలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని, మరపురానిదని గిడుగు వారి సేవలను కొనియాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష అవసరమేనని, కానీ ఆంధ్ర భాషను మరవ కూడ దన్నారు. తెలుగువాడిగా పుట్టినందుకు ఎంతో గర్విస్తున్నానని పేర్కొన్నారు. మాతృభాష మాతృభూమితో సమానమని, తెలుగు భాష గొప్పతనాన్ని తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి సైతం మెచ్చు కున్నారని ప్రిన్సిపాల్ షబ్బీర్ పేర్కొన్నారు. తెలుగు భాష గొప్పతనం గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు పద్యాలు, పాటలు, ఉపన్యాసాల రూపంలో వివరించారు. అలాగే క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రఫీక్, వైస్ ప్రిన్సిపాల్ అరుణాసింగ్ చౌహన్, తెలుగు భాషపాధ్యాయులు శబరినాథ్, గణేష్, నేత్రావతి, రుక్మిణి తదితరులతోపాటు బోధన బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుప్పం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

# తుంశీ హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం







**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 29:**
జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం కుప్పంకు విచ్చేసిన. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం సా. 6.40 గం.లకు తుంశీ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, ప్రభుత్వ విప్ మరియు ఎంఎల్సి కంచర్ల శ్రీకాంత్, ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు ఎంఎల్ఏ వి.ఎం. థామస్, డిఐజి షిముషి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి మణికంఠ చందోలు, జేసి జి.విద్యాధరి, కడా పిడి వికాస్ మర్మత్, చిత్తూరు, చంద్రగిరి, పలమనేరు, నగరి, ఎం ఎల్ ఏ లు గురజాల జగన్ మోహన్, పులివర్తి నాని, ఎన్. అమరనాథ్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, ద్రవిడ యూనివర్సిటి వి సి దొరస్వామి నాయుడు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

## జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**వరదయ్య పాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**
వరదయ్య పాలెం మండలం కారిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు తెలుగు భాషా దినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల కారిపాకం నందు వైభవంగా జరిగాయి. వ్యవహారిక భాష పితామహుడైన గిడుగు రామ్మూర్తి పంతులుజయంతి సందర్భంగా జరుపు కునే తెలుగు భాషా దినోత్సవం గురించి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి సవివరంగా తెలియజేశారు. క్రీడలు యొక్క గొప్పతనం గురించి తెలియజేస్తూ విద్యార్థులు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండి తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు మునెమ్మ, ఏడుకొండలయ్య మాట్లాడుతూ అమ్మ భాష యొక్క ఔనత్యాన్ని, వ్యవ హారిక భాష ఉద్యమ నేపథ్యాన్ని వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, సామాజిక జీవనము మంచి ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్ర లేఖన, తెలుగు పద్యాలాపన క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.

## క్రీడాకారిణి అక్షయ నేటి యువతకు ఆదర్శం

అక్షయను అభినందించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**
పలమనేరుకు చెందిన రగ్బీ క్రీడాకారిణి అక్షయ నేటి యువతకు ఆదర్శమని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. ఆ మేరకు బీహార్ వేదికగా ఈ నెల 9,10 తేదీలలో జరిగిన ఏషియా రగ్బీ ఎమిరేట్స్ అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన నర్రా అక్షయ రగ్బీ క్రీడాకారిణి భారత జట్టు తరపున ఆడి కాంస్య పతకం సాధించిన అనంతరం శుక్రవారం పలమనేరుకు విచ్చేసింది. దీంతో ఆ క్రీడాకారిణిని ఆయన సన్మానించి అభినందించారు. క్రీడల పట్ల ఆమెకు ఉన్న ఆసక్తి ఛాంపియన్ షిప్ స్థాయికి తీసుకెళ్లిందని పట్టుదల, కఠోర శిక్షణ ఉంటే ఏదైనా సాధించవచ్చు అన డానికి అక్షయ నిదర్శనమని కొనియాడారు. నేటి యువతకు ఇలాంటి వారే ఆదర్శమని భవిష్యత్తులో మరింత అత్యుత్త మంగారాణించి పలమనేరుకు మంచి పేరును తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా అక్షయను ప్రోత్సహించిన వారి కుటుంబీకులను సైతం ఆయనప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్,మోహన్, శ్రీధర్, అరుణ్ కుమార్ తదితరులున్నారు.

## ప్రతి మహిళ పారిశ్రామిత్తగా ఎదగాలి

### ఎమ్మెల్యే డాక్టర్ థామస్

మహిళలు ఇంటికే పరిమితం కాకూడదు అన్ని రంగాల్లో ముందుండాలి...



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**
ప్రతి మహిళ పారిశ్రామివేత్తగా ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం ఎస్ఎల్వి కళ్యాణ మండపంలో శ్రీ శక్తి విజయోత్సవ సభ కు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు పుల్లూరు క్రాస్ పెట్రోల్ బంక్ నుంచి కళ్యాణమండపం వరకు మేళతాళాలతో పూలవర్షంతో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల కోసం ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని డ్వాక్రా గ్రూపులకు బ్యాంకుల ద్వారా ఐదు లక్షల నుంచి 50 లక్షల వరకు లోన్ ఇప్పించి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. మహిళలు ఒక శక్తిగా నిలబడాలని మహిళలకు తెలియజేశారు అలాగే ఏ రాష్ట్రంలో కూడా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించలేదు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలందరికీ ఉచిత ప్రయాణం కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుదే అని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌తో మహిళలందరూ సెల్ఫీలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, డైరెక్టర్ లోకమ్మ, గ్రీష్మ, ఎస్ఆర్ పురం మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు గంధమనేని రాజశేఖర్ నాయుడు. పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ్మ నాయుడు యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ , హరీష్ యాదవ్, పాలసముద్రం మండలం టిడిపి యువ నాయకుడు తాళ్లూరి శివ, ఎస్ఆర్ పురం మండల సహకార సంఘ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, సాఫ్ట్వేర్ బాలు, పుల్లూరు బాబు, మాధవ నాయుడు, మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, మాజీ సర్పంచ్ కుప్పయ్య,జలంధర్ నాయుడు ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు జయ రాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం, గజేంద్ర తోటి మురళి, మహబూబ్ బాషా, ఆరు మండలాల మహిళా నాయకులు, ఆరు మండలాల మండల అధ్యక్షులు జనసేన వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు 29:**

ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ పార్వతి హెచ్చరించారు. మండలంలోని గడ్డం వారి పల్లి పంచాయతీ సమీపంలో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న స్థలంలో తహసిల్దార్ ఆదేశాల మేరకు వీఆర్వో జీవనజ్యోతి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వంక పోరంబోకు వంటి భూములు జోలికి వెళ్లరాదన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

Cell: 9440352030 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# క్షమించేదే లే...



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనలో చాలా మార్పు కనిపిస్తుంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకెళ్లడంలో దృష్టి పెట్టడం పక్కన పెడితే మిగిలిన విషయాల్లో ఆయన ఖచ్చితంగా వ్యవహరిస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు మూడు దఫాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా తీసుకోని రాజకీయ పరమైన నిర్ణయాలు ఈ సారి మాత్రం తీసుకుంటున్నారు. చంద్రబాబు నాయుడు గతంలో ఎమ్మెల్యేలు కానీ, మంత్రులు కానీ ఏమైనా తప్పులు చేస్తే వెంటనే చర్యలకు దిగేవారు కాదు. దానిపై సాగదీసేవారు. నాడు సోషల్ మీడియా ప్రభావం కూడా తక్కువగా ఉండటంతో అటువంటి ఘటనలపై నిజనిర్ధారణ కమిటీలను వేసేవారు. పార్టీ వారినే పంపి అందులో నిజాలను తెలుసుకునే ప్రయత్నం చేసేవారు. అయితే అంతకు ముందు అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్న పోచారం శ్రీనివాస రెడ్డిని మంత్రి పదవి నుంచి తప్పించారు. అంతే తప్ప మంత్రులు, ఎమ్మెల్యేలపై తీసుకున్న చర్యలు చాలా తక్కువనే చెప్పాలి. ఎక్కువగా పార్టీ క్రమశిక్షణ కమిటీ, నిజనిర్ధారణ కమిటీలను నియమించి కాలయాపన చేస్తూ ఆ ఘటన మర్చిపోయిన తర్వాత షరా మామూలయ్యేది. కానీ ఇప్పుడు అలా కాదు. వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ఒక్క క్షణం కూడా ఆలోచించడం లేదు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై లైంగిక వేధింపుల విషయం తెలిసిన వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత తాజాగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై కేసు నమోదు చేయించారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఉండేవి కావని పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. ఇక గతంలో ప్రజా సమస్యలపై ఎవరైనా ఆందోళనలు చేసినా వెంటనే స్పందించే వారు కాదు. అలాగే విపక్ష నేతలు వెళ్లి అక్కడ పర్యటనలు చేసినా పట్టించుకునే వారు కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు ఛార్జీల పెంపుదలపై ఆయన కఠినంగా వ్యవహరించారు నాడు. కానీ నేడు అలా కాదు. ఏ మాత్రం నిరసనలు, ఆందోళనలు కనిపించినా వెంటనే చంద్రబాబు రియాక్ట్ అవుతున్నారు. మిరప, పొగాకు, చిత్తూరు మామిడి రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడంతో విపక్ష నేత అక్కడ పర్యటనలకు చేయకముందే ఆ సమస్యపై స్పందించారు. తాజాగా దివ్యాంగులను నెలకు పదిహేను వేల రూపాయల పింఛన్లు తొలగించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆందోళనకు దిగితే వెంటనే స్పందించి అర్హులైన అందరికీ ఇస్తామని ఆయనే చెప్పారు. ఇక స్మార్ట్ మీటర్ల విషయంలోనూ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు కమర్షియల్ భవనాలకే పరిమితం చేయడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. చంద్రబాబులో వచ్చిన ఈ మార్పు చూసిన పార్టీ సీనియర్ నేతలు మాత్రం ఆశ్చర్యపోతున్నారు

దసరాకు 6 లక్షల మందికి గృహప్రవేశాలు

. దసరా పండగకు భారీ బహుమతి ఇచ్చేందుకు సిద్ధమయింది. మూడు లక్షల ఇళ్ల లో గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించింది. ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం పూర్తి కావడంతో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ఆదరిభామానాలను చూరగొనే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగా ఈ దసరా పండగ నాడు మూడు లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయించాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. దసరాకు మూడు లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయించడంతో పాటు రానున్న సంక్రాంతి నాటికి మరో రెండు లక్షల ఇళ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు. అంటే ఈ ఏడాది దాదాపు ఐదు లక్షల మంది ఇళ్లులేని పేదలకు సొంత ఇంటి కల సాకారమవుతుందని భావిస్తున్నారు. సొంత ఇంటికోసం కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్న పేదలకు ప్రభుత్వం తీపికబురు అందించినట్లయింది. వేగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి పది లక్షల మందికి సొంత ఇళ్లను సమకూర్చాలన్న ఉద్దేశ్యంలో ప్రభుత్వం ఉంది. . ఇందుకు అనుగుణంగా కేటగిరీలుగా విభజించి వాటిని పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో జరిపిన సర్వే ప్రకారం ఇప్పటి వరకూ ఆరు లక్షల మందికి సొంత ఇళ్లు కావాలని తేలింది. దీంతో వచ్చే ఏడాదికి ఆరు లక్షల మందికి సొంత ఇళ్లను అందించేలా ప్రణాళికలను రూపొందించారు. ఈ మేరకు అధికారులు పనులను ముమ్మరంపూర్తి చేశారు. ఇప్పటికే అనేక గృహాలు నిర్మాణానికి తుది దశకు చేరుకున్నాయి. మరికొన్నింటిలో చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి దసరా నాటికి పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అదే సమయంలో నిధులకు సంబంధించిన ఇబ్బందులు కూడా లేకపోవడంతో గృహ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.

# పవర్ వాడేసుకుంటున్న మోషే రాజు



**విజయవాడ :** ఏపీలో కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. దూకుడు నిర్ణయాలు తీసుకుంటుంది. రాజకీయంగా కూడా అత్యంత బలంగా ఉంది. కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది. కూటమి అంటేనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భయపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక నేత మాత్రం టిడిపి కూటమికి లెక్కచేయడం లేదు. డోంట్ కేర్ అంటూ తేల్చి చెబుతున్నారు. కూటమికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం లేదు సరి కదా.. ఏకంగా ప్రభుత్వాన్ని ఢీకొట్టేలా వ్యవహరిస్తున్నారు. పోనీ పవర్ ఫుల్ నాయకుడు అనుకుంటే అది కాదు. వైసిపి పట్ల అంత అభిమానం ఎందుకంటే.. జగన్ పిలిచి మరి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో స్వామి భక్తి ప్రదర్శిస్తున్నారు అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంతకీ ఎవరా నేత? అంటే.. మండలి చైర్మన్ కొయ్య మోసేన్ రాజు. తాజాగా శాసనమండలి కార్యదర్శి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎమ్మెల్సీ పదవి పొందిన జయ మంగళం వెంకటరమణ కొద్ది నెలల కిందట జనసేనలో చేరారు. వైసిపి ద్వారా తనకు వచ్చిన ఎమ్మెల్సీ పదవికి సైతం రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాను మండలి చైర్మన్ మోసేన్ రాజు ఆమోదించడం లేదు. నెలల తరబడి పెండింగ్లో పెట్టారు. దీంతో జయ మంగళం వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం శాసనమండలి కార్యదర్శికి నోటీసులు ఇచ్చింది. దీంతో మండలి చైర్మన్ మోసేన్ రాజు వ్యవహార శైలి మరోసారి చర్చకు వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ పరాజయం ఎదురయింది. ఆ పార్టీకి చెందిన కీలక నేతలు సైతం బయటకు వెళ్ళిపోయారు. ప్రస్తుతం మద్యం కుంభకోణంలో జగన్ పేరు సైతం వినిపిస్తోంది. ఇటువంటి సమయంలో కూడా మండల చైర్మన్ మోసేన్ రాజు కఠినంగా వ్యవహరిస్తుండడం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండడం మాత్రం చర్చకు దారితీస్తోంది. మండలి చైర్మన్ మోసేన్ రాజు గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు మోసేన్ రాజు. 1987లో భీమవరం పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ గా గెలిచారు. వరుసగా నాలుగుసార్లు కౌన్సిలర్ అయ్యారు. 2009లో కొవ్వూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో పశ్చిమగోదావరి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కానీ జగన్ పిలుపుమేరకు 2010లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉండి శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జిగా కూడా వ్యవహరించారు. 2021 జూన్ 14న ఆయన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అదే ఏడాది నవంబర్లో మండలి చైర్మన్గా మోసేన్ రాజును నియమించారు జగన్మోహన్ రెడ్డి. ఏకంగా క్యాబినెట్ హోదా కల్పించారు. ఆ కృతజ్ఞతతోనే ఎన్ని రకాల ఒత్తిళు ఎదురైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించడం లేదు. ఆమోదించిన మరుక్షణం ఓ ఆరు ఎమ్మెల్సీ స్థానాలు టిడిపి కూటమి ఖాతాలో పడతాయి. ప్రస్తుతం మండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధిక్యత కొనసాగుతోంది. గత ఎన్నికల ఫలితాలు వచ్చిన సమయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం 38 మంది ఎమ్మెల్సీలు. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జాఖియా ఖానం, జయ మంగళం వెంకటరమణ వంటి వారు రాజీనామా చేశారు. కేవలం కూటమి ఖాతాల్లో ఎమ్మెల్సీ పదవులు పడేందుకే వీరంతా రాజీనామా బాట పట్టారు. అయితే దీనిని గ్రహించిన మండలి చైర్మన్ మోసేన్ రాజు వారి రాజీనామాలను ఆమోదించడం లేదు. అందుకే ఇప్పుడు జయ మంగళం వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు శాసనమండలి కార్యదర్శికి నోటీసులు జారీచేసింది. దీనికైనా మూసేన్ రాజు స్పందిస్తారో? లేదో? చూడాలి.

# వచ్చేస్తున్న ఫ్యామిలీ కార్డులు



**గుంటూరు :** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలలు అవుతోంది. పాలనతో పాటు సంక్షేమ పథకాలను పట్టాలు ఎక్కించారు ఏపీ సీఎం చంద్రబాబు. ఈ తరుణంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డ్, ఆధార్ కార్డు మాదిరిగా.. ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని నిర్ణయించారు. స్వయంగా ఆ విషయాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వాస్తవానికి సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలకు వ్యతిరేకం అని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ అందుకు విరుద్ధంగా వ్యవహరించారు చంద్రబాబు. పాలనను గాడిలో పెడుతూనే.. సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు. అధికారంలోకి వచ్చింది మొదలు సంక్షేమ పథకాలను అమలు చేయడం మొదలుపెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచి.. తనకంటూ ఒక కొత్త ముద్రను చాటుకున్నారు చంద్రబాబు. గతానికి భిన్నంగా వ్యవహరించారు. మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ మొత్తాన్ని ఏకకాలంలో నాలుగు వేల రూపాయలకు పెంచి చూపించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అసలు ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చారని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ దానిని సుసాధ్యం చేసి చూపించారు చంద్రబాబు. చంద్రబాబు ట్రాక్ రికార్డును చూసుకుంటే పాలనాపరంగా ముద్ర చాటుకున్నారే తప్ప సంక్షేమ పథకాల విషయంలో.. పెద్దగా ప్రభావం చూపింది తక్కువ. కానీ 2019, 2024 మధ్య జరిగిన పరిణామాలు ఆయనలో మార్పుకు కారణమయ్యాయి. ప్రజలు అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కోరుకుంటున్నట్లు అర్థమైంది. అందుకే అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. అందులో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు. అయితే చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకే ఈ తరహా హామీలు ఇచ్చారని అంతా భావించారు. చివరకు సొంత పార్టీ శ్రేణులతో పాటు కూటమి పార్టీల శ్రేణులు కూడా అలానే భావించాయి. కానీ అనూహ్యంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు చంద్రబాబు. ముఖ్యంగా పింఛన్ మొత్తాన్ని 3,000 నుంచి 4 వేల రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబుదే. అంతకుముందు జగన్మోహన్ రెడ్డి ఏడాదికి రూ.250 పెంచుకుంటూ పోతూ.. మూడు వేల రూపాయలకు చేరుకున్నారే తప్ప.. ఏకకాలంలో పెంచలేకపోయారు. కానీ చంద్రబాబు మాత్రం మూడు వేల రూపాయల నుంచి ఏకకాలంలో 4వేల రూపాయలకు పెంచారు. మూడు నెలల బకాయిని సైతం అందించారు. అంతటితో చంద్రబాబు సంక్షేమం ఆగలేదు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆపై అన్న క్యాంటీన్ల ప్రారంభం వంటి పథకాలను అమలు చేశారు. అయితే చంద్రబాబు అమలు చేసిన పథకాల విషయంలో ప్రత్యర్థులు విరుద్ధంగా ప్రచారం చేశారు. ప్రధాన పథకాలను విస్మరించి.. తక్కువ ఖర్చుతో కూడిన పథకాలను మాత్రమే అమలు చేశారని ఆరోపణలు చేశారు. అందుకే చంద్రబాబు ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రధానమైన పథకాలకు శ్రీకారం చుట్టారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయల చొప్పున సాయం అందించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి కేంద్రం అమలు చేసిన పీఎం కిసాన్ తో కలిపి ఏడు వేల రూపాయలు అందించగలిగారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సైతం మొదలుపెట్టారు. ఏకకాలంలో 5 ఏపీఎస్ఆర్టీసీ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. తద్వారా సూపర్ సిక్స్ పథకాల్లో దాదాపు అన్ని పథకాలను అమలు చేశారు. ఇప్పుడు రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులు కింద మార్చి అందించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు ఇన్ని చేసిన చంద్రబాబు.. వారు గుర్తించే విధంగా సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి ఎంత వర్తించిందో తెలియజెప్పే విధంగా ఫ్యామిలీ కార్డ్ అందించాలని నిర్ణయించారు. ఒకవైపు అభివృద్ధి.. మంచి పాలన అందించి.. ఇప్పుడు ఫ్యామిలీ కార్డు ద్వారా ప్రతి కుటుంబం ఎంత లబ్ధి పొందిందో.. వారికి తెలియజెప్పే విధంగా తాజాగా ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం.

## వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా ఏపీని తీర్చి దిద్దుతా

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని.. భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తోందని అన్నారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ లో ఏపీ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని.. దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని సీఎం తెలిపారు. అలాగే 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్ గా ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే విస్తతమైన మౌలిక సదుపాయాలు కూడా ఏపీ సొంతమని పెట్టుబడి దారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఫుడ్, బెవరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయం అని సీఎం పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు టీజీ భరత్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతి దారులు, నిపుణులు హాజరయ్యారు.

## ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

-మొదటిపేజీ తరువాయి

3వ భవనంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రారంభించారు.ఒక సారి వినియోగించి పడవేసే(సింగిల్ యూజ్)ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా రాష్ట్ర సచివాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ స్టీల్ లేదా గాజు సీసాల్లోనే మంచినీటిని తాగాలని ఉద్యోగులు అందరికీ ఉచితంగా స్టెయిన్ లెస్ స్టీల్ మంచినీటి బాటిళ్ళను పంపిణీ చేయడం జరిగింది.బయటి నుండి వచ్చే సందర్శకులు కూడా సచివాలయంలోకి ప్లాస్టిక్ మంచినీటి బాటిళ్ళు,ఇతర ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటున్నారు.ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు అందించేందుకు సిఆర్డిఏ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా 8ఆర్వో(రివర్సు ఆస్మాసిస్)ప్లాంట్లను ఏర్పాటు చేయడంతోపాటు 32 వాటర్ డిస్పెనింగ్ యూనిట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని సిఎస్ విజయానంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన ఎపి సచివాలయంలో ఈనెల 15 వతేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించామని దశల వారీగా రాష్ట్రం అంతటా దీనిని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.వచ్చే ఏడాది జూన్ 5వతేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పునరుద్ఘాటించారు.దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ పూర్తి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పేర్కొన్నారు. ఆర్వో ప్లాంటులు లేదా వాటర్ డిస్పెన్సింగ్ యూనిట్ల నుండి ఉద్యోగులు వారికి పంపిణీ చేసిన స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిళ్ళతో ఉచితంగా మంచినీరు తీసుకోవచ్చుని సిఎస్ విజయానంద్ తెలిపారు.ఎపి సచివాలయం లోని ప్రతి భవనం,అసెంబ్లీ భవనంలోను ఒక్కోక్కటి గంటకు 1000 లీటర్ల మంచినీటిని అందించే విధంగా 8 ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 500 మిల్లీ లీటర్ల వివిధ బ్రాండ్ల మంచినీటి ప్లాస్టిక్ బాటిల్ ఖరీదు 8 రూ.లు ఉండగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు ద్వారా కేవలం బాటిల్ 3రూ.లకే అందించడం జరుగు తుంది.క్యాంటీన్ లో కూడా పూర్తిగా ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళను నిషేధించగా ఈఆర్వో ప్లాంట్ల ద్వారా 500 మిల్లీలీటర్ల బాటిల్ ను 3రూ.లకే క్యాంటీన్ కు సరఫరా చేయనున్నారు. కార్యక్రమంలో ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,జిఏడి ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఏఐ వినియోగం

-మొదటిపేజీ తరువాయి



సమాచారం కోసం ఏఐ వినియోగిస్తున్నాం, అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఏఐ టూల్ ను ఉపయోగిస్తాం. ఏఐ ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కషిచేస్తున్నాం. ఒకే రాజధాని, అభివద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాయలసీమలోని అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశం జిల్లాలో సిబిజి, గుంటూరు%-% కష్ణా జిల్లాలో క్వాంటమ్ వ్యాలీ, గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఉత్తరాంధ్రలో ఐటి, ఫార్మా, లాజిస్టిక్స్ పరిశ్రమలకు ప్రాధాన్యత నిస్తున్నాం. ఇఅ లు (చార్టర్డ్ అకౌంటెంట్స్) నైతికతతో మెరుగైన పాలసీలను అమలు చేయడంలో మాకు సహాయం అందించాలి. పాలసీలను సరైన దిశలో నడిపించడంలో, అభివద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలి.

సిఏలు ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్ అంబాసడర్గా నిలవాలి. టారిఫ్ వార్ కారణంగా భారత్ నష్టపోకుండా కొత్త మార్కెట్లను అన్వేషించాలి. ఈజ్ ఆఫ్ లివింగ్ కు ప్రాధాన్యతనిస్తూ మనమిత్ర ద్వారా 700రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. పరిపాలన వ్యవహారాల్లో ఏఐ వినియోగానికి సంబంధించి టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఒప్పందం చేసుకున్నాం. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మేం ఏర్పాటుచేసిన వర్కింగ్ గ్రూపులో చేరి మీవంతు సూచనలు, సలహాలు అందించండి. మీరు కేవలం రికార్డు కీపర్లు మాత్రమే కాదు... భారతదేశ నిర్మాణ రూపశిల్పులు. విశ్వసనీయమైన గణాంకాలు ఉన్న దేశం అన్నివిధాల అభివద్ధి సాధిస్తుంది. ఆ విశ్వాసానికి ప్రతిరూపం ఆడిటర్లు. ఈ సమావేశాన్ని సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నంలో జరపడం సముచితమైన నిర్ణయం. ఆంధ్రప్రదేశ్ కు డీప్ వాటర్ పోర్టు, ఐటి, ఫార్మా, మెడిటెక్ పరిశ్రమలు మణిహారం లాంటివి. చంద్రబాబుగారి విజన్ ప్రకారం విశాఖపట్నం అభివద్ధి చెందితే యావత్ ఆంధ్రప్రదేశ్ అభివద్ధి సాధిస్తుంది. నేడు విశాఖపట్నం సిటీ ఆఫ్ డెస్టినీ మాత్రమే కాదు... ప్రపంచస్థాయి ఫైనాన్స్, ఇన్నొవేషన్, టెక్నాలజీకి కేంద్రబిందువుగా రూపుదిద్దుకుంటోంది. ఐసిఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్ విశాఖపట్నం వారు కావడం ఆంధ్రప్రదేశ్ లోని సిఏలకు గర్వకారణం. క్రమశిక్షణతో కూడిన ఉత్తమ నాయకత్వానికి ఎల్లలు ఉండవనడానికి ఆయన సాధించిన విజయమే నిదర్శనం. సంపదసష్టి మార్గాలను అన్వేషించండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసిఏఐ ఉపాధ్యక్షులు ప్రసన్నకుమార్, సదరన్ రీజియన్ వైస్ చైర్మన్ ముప్పాళ్ళ సుబ్బారావు, ఐసిఏఐ విశాఖ బ్రాంచి ప్రతినిధులు అందవరపు శ్రీధర్, రామానాయుడు, పట్నాల లోకేష్, ఉజ్వల, లీలా వరప్రసాద్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బారా షహీద్ దర్గాలో ముస్లిం నాయకుల ప్రార్థనలు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**
అన్నమయ్య జిల్లా పీలేరు ఆధారాలులేని తప్పుడు మద్యం స్కామ్ కేసులో అక్రమ అరెస్టుకు గురైన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బెయిలు మంజూరు కావాలని ముస్లిం నాయకులు నెల్లూరులోని బారా షహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శుక్రవారం సాయంత్రం పీలేరు సర్పంచ్ డాక్టర్ ఎస్ హబీబ్ బాషా ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. అక్రమ అరెస్టుతో రాజమండ్రి కేంద్ర కర్మాగారంలో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి సత్వరం బెయిలు మంజూరై విడుదల కావాలని, అలాగే ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టు నేపథ్యంలో వారి కుటుంబీకులు, అభిమానుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి సిరాజ్ బాష, నాయకులు కలకడ కరీముల్లా, ఆబీద్, కలకడ కాలేషా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**
అన్నమయ్యజిల్లా పీలేరు మండలం వేపుల బైలు గ్రామం జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధరం వెంకట రామమూర్తి తెలుగు భాష కోసం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1966 నుండి ఆయన జయంతి ఆగస్టు 29వ తేదీనీ తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారనీ, భారతదేశంలో తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య నాలుగో స్థానంలోనూ మరియు ప్రపంచ భాషలలో 15వ స్థానంలో ఉందని, 2008వ సంవత్సరంలో తెలుగు భాషకు భారత ప్రభుత్వం ప్రాచీన భాషా హోదా ఇవ్వడం జరిగింది అని, శ్రీకృష్ణదేవ రాయలు తెలుగు భాష అభివృద్ధి కోసం కృషి చేశారు దేశభాషలందు తెలుగు లెస్స అని అలాగే అష్ట దిగ్గజాలు అనే కవులను పోషించి తెలుగు భాష అభివృద్ధికి గణనీయంగా కృషి చేశారని తెలియజేశారు. అలాగే తెలుగు భాష ఉపాధ్యాయులు అశోక్ కుమార్ గిడుగు వెంకట రామ మూర్తి సేవలను కొనియాడారు. తెలుగు భాష యొక్క ఆవశ్యకతను, తెలుగు భాషను కాపాడుకో వాల్సినటువంటి ఆవసరం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షరీఫ్, లక్ష్మీదేవి, రామమూర్తి, రమణయ్య, ఆనందరాజు, ఫరూక పాల్గొన్నారు.

## గణనాథుని దర్శించుకున్న పోలీసులు తెలుగుదేశం నాయకులు

### విఘ్నాలు లేకుండా రాష్ట్రాభివృద్ధికి దైవ ఆశీస్సులు ఉండాలని

### ఆకాంక్షించిన రేణిగుంట డిఎస్పి శ్రీనివాసులు



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29 :**
రేణిగుంట పట్టణంలోని జిఎం స్ట్రీట్ వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన గణేశుని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జిఎం స్ట్రీట్ వద్దనున్న గణనాథుని రేణిగుంట పట్టణ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ జయచంద్ర, ట్రైని ఎస్ఐ స్వాతి, మరియు తెలుగు దేశం నాయకులు పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, కన్నా రెడ్డి, సీఆర్ఎస్ మద్దూర్ యూనియన్ నాయకులు కార్యదర్శి బాబు, చైర్మన్ సదాశివరెడ్డి,ప్రముఖులు లంబోదరుడిని దర్శించుకున్నారు. ప్రముఖులకు ముని, భాగ్యరాజు, కమిటీ సభ్యులు దుశ్యాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీవినాయక నిమర్జన కమిటీ సభ్యులందరినీ ప్రముఖుల అభినందించి వారందరినీ దుశ్యాలతో పోలీసులు సత్కరించారు. ఆ వినాయకుడిని ప్రజలందరిని సుభిక్షంగా ఉండాలంటూ కోరినట్లు ప్రము ఖులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముని కుమార్, భాగ్యరాజ్, కిరణ్, శీన, మధు, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని సేవలో

## తమిళనాడు అడిషనల్ డీజీపీ బాల నాగదేవి



**కాణిపాకం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**
గణనాథుని సేవలు తమిళనాడు అడిషనల్ డీజీపీ బాల నాగదేవి శ్రీస్వామి వారిని దర్శించుకున్న తమిళనాడు అడిషనల్ డిజిపి బాల నాగదేవి, లస్వామి వారిని దర్శించుకున్నారు, ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితుల చే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, సి.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్.ఐ నరసింహులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాతృమూర్తి బొజ్జల బృందమ్మ

**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29 :**
సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని శ్రీకాళహస్తి నియోజక వర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ అన్నారు. శుక్రవారం రేణిగుంట మండలంలోని పలు కుటుంబాలకు బొజ్జల బృందమ్మ సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడు తూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సీఎం సహాయం నిధి ద్వారా ఇప్పటి కి ఒక కోటి 80 లక్షల వరకు సీఎం సహాయం నిధి చెక్కులు పంపిణీ చేశారన్నారు. అదేవిధంగానే రేణిగుంట మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నా రన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సీఎం సహాయనిది అందించడం ద్వారా లబ్ధిదారులు సంతోషంగా చెక్కులు అందుకుంటున్నార న్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒకరింటికి వెళ్లి స్వయంగా చెక్కులు పంపిణీ చేయడం సంతోషకర మన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం



అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో దాదాపు ఆరు లక్షలు ప్రమాద బీమా గాను మరో ఐదు లక్షల రూపాయలు అందించారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



మరియు బృందమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, సుబ్రమణ్యం రెడ్డి, రామస్వామి, కన్నా రెడ్డి,నాదమునిరెడ్డి, సిటీ సుబ్రహ్మణ్యం, జగదీష్, కొరియర్ రవి, నెల్లూరు సుబ్రమణ్యం, కిరణ్, వంశీ, మేరీ, బాబు తెలుగుదేశం కార్యకర్త పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 29:**
మండల వ్యాప్తంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగు భాష దినోత్సవం తో పాటు క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. మండల కేంద్రమైన చౌడేపల్లి చారాల తదితర గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలల్లో గిడుగు రామ్మూర్తి ధ్యాన్చంద్ ల జీవిత చరిత్రను వివరించారు. ఆయా గ్రామాల్లో విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చౌడేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి చారాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్యాయత్నం

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**



ఒంటిపై పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని పంచాయితీ కేంద్రం పెద్ద యల్లకుంట్ల కు చెందిన నాగమణి, 40 గత కొంత కాలంగా మతిస్థిమితం లేకుండా చికిత్స చేయించుకుంటుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామానికి సమీపంలోని చెన్నరాజస్వామి ఆలయం వద్ద పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది, అపస్మారిక పరిస్థితుల్లో పడి ఉన్న ఆమెను స్థానికులు మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యులు తిరుపతి రూయాకు సిఫారసు చేశారు.

## తెలుగు భాషా సంస్కృతిని కాపాడుకుందాం : పైనేని మురళి



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 29:**
తెలుగు భాషా సంస్కృతిని ప్రతి ఒక్కరు కాపాడుకుందాం అని టిడిపి యువ నాయకుడు తెలుగు సాహిత్య సంస్కృతిక కోశాధికారి పైనేని మురళి అన్నారు. శుక్రవారం తెలుగుభాషాదినోత్సవంని పురస్కరించుకొని కార్వేటి నగరం మండలం ఆర్కే విబిపేట హైస్కూల్ నందు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఉచిత నీతి పద్యాల పుస్తకాల పంపిణీ చేసిన, తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి కోశాధికారి పైనేని మురళి, మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ మంత్రిని కలిసిన టీడీపీ నేతలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 28:**
కుప్పం పట్టణంలోని బీసీఎన్ రిసార్ట్స్లో ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుని మర్యాదపూర్వకంగా కలసిన టిడిపికుప్పం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్, మాజీ ఎంపిటిసి ఉమాపతి కలిశారు. శనివారం కుప్పంలో హంద్రీనీవా జలాలకు జలహారతితో పాటు బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారు.

## చిన్న పరిశ్రమలతోనే

# ఆర్థికాభివృద్ధి

ఆగస్టు 30వ తేదీని భారత దేశంలో చిన్న పరిశ్రమల దినోత్సవంగా జరుపుకుంటారు. దేశ ఆర్థిక వ్యవస్థలో చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ప్రాధాన్యాన్ని గుర్తించి వాటి అభివృద్ధి, సవాళ్లు, అవకాశాలపై చర్చించుకునే సందర్భమిది. చిన్న పరిశ్రమలు కేవలం ఉత్పత్తి యూనిట్లుగానే కాకుండా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తాయి. స్వదేశీ ఉత్పత్తుల ఆధారంగా దేశ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చే ప్రధాన ఆధారంగా నిలుస్తాయి. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం ఆత్మనిర్భర దిశగా పయనించే క్రమంలో చిన్న పరిశ్రమల ప్రాముఖ్యత మరింత పెరిగింది. పెద్ద పరిశ్రమలకు విస్తారమైన మూలధనం, ఆధునిక యంత్రాంగం అవసరమవుతుంటే చిన్న పరిశ్రమలు తక్కువ పెట్టుబడితో పరిమిత వనరులను వినియోగించి స్థానిక అవసరాల కనుగుణంగా అభివృద్ధి చెందగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. అందువల్లే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిన్న స్థాయి యూనిట్లు విస్తృతంగా పెరిగి ఉపాధి, ఉత్పత్తి రంగాల్లో ప్రభావాన్ని చూపుతున్నాయి. చిన్న పరిశ్రమల దినోత్సవం చరిత్రను పరిశీలిస్తే 2000వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఈ రంగం కోసం సమగ్ర విధాన ప్యాకేజీని ప్రకటించింది. రుణ సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక సహాయం వంటి అంశాలు ఆ ప్యాకేజీలో భాగమయ్యాయి. ఆ సందర్భంలో ఆగస్టు 30న ఢిల్లీలో జాతీయ సదస్సు జరిగింది. దేశ వ్యాప్తంగా ఉన్న చిన్న పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్న ఆ సదస్సు ఈ రంగానికి చారిత్రక మలుపు తీసుకొచ్చింది. దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 30ని చిన్న పరిశ్రమల దినోత్సవంగా జరుపు కోవాలని నిర్ణయించారు. చిన్న పరిశ్రమలు భారతదేశ ఆర్థికాభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి. వ్యవసాయ రంగం తరువాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్న రంగం ఇదే. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి అందిస్తున్నాయి. దేశ స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 30 శాతం వాటా ఈ రంగానిదే. తయారీ, సేవల రంగాల్లో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. భారత దేశం నుంచి జరిగే ఎగుమతుల్లో దాదాపు 40 శాతం వాటా చిన్న పరిశ్రమల ఉత్పత్తులదే. తోలు వస్తువులు, చేనేత వస్త్రాలు, హస్త కళలు, యంత్ర భాగాలు వంటి ఉత్పత్తులు విదేశీ మారక ద్రవ్యం సంపాదించడంలో ముఖ్య భూమిక వహిస్తున్నాయి. అదే విధంగా చిన్న పరిశ్రమలు దేశంలోని అన్ని ప్రాంతాల్లో విస్తరించి ఉండడం వల్ల ప్రాంతీయ అసమానతలను తగ్గించడంలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. వెనుక బడిన ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి. ప్రభుత్వం చిన్న పరిశ్రమల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టింది. ముద్ర యోజన ద్వారా తక్కువ వడ్డీకే రుణాలను అందజేస్తూ కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే ఔత్సాహికులను ప్రోత్సహిస్తోంది. 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' పోర్టల్ ద్వారా పరిశ్రమల నమోదు ప్రక్రియను సులభతరం చేసింది. 'మేక్ ఇన్ ఇండియా', 'స్టార్ట్-అప్ ఇండియా', 'వొకల్ ఫర్ లోకల్' వంటి కార్యక్రమాల ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ కొత్త అవకాశాలను కల్పిస్తోంది. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చే 'స్కిల్ ఇండియా మిషన్' కూడా చిన్న పరిశ్రమల్లో ఉపాధి పొందేందుకు దోహదం చేస్తోంది. ఈ దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా సదస్సులు, వర్క్‌షాప్‌లు, అవార్డుల ప్రదానోత్సవాలు జరుగుతాయి. చిన్న పారిశ్రామిక వేత్తలు, నిపుణులు తమ అనుభవాలను పంచుకుంటారు. అయితే చిన్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా అనేకం. నాణ్యమైన ముడిసరుకు కొరత, రుణ సౌకర్యాల లోపం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం, గ్లోబల్ మార్కెట్ పోటీ, దిగుమతుల ఒత్తిడి వంటి సమస్యలు వాటి ఎదుగుదలకు అడ్డంకులుగా మారుతున్నాయి. ముఖ్యంగా కోవిడ్%-%19 సమయంలో అనేక చిన్న పరిశ్రమలు మూత పడటంతో ఉపాధి కోల్పోయిన కుటుంబాలు ఎన్నో. దీని ద్వారా ఈ రంగాన్ని కేవలం ప్రోత్సాహక పథకాలతో కాకుండా దీర్ఘకాల వ్యూహాలతో, మౌలిక సదుపాయాల బలోపేతంతో ముందుకు నడిపించాల్సిన అవసరం స్పష్టమవుతుంది. చిన్న పరిశ్రమల దినోత్సవం మనకు గుర్తుచేసేది... దేశ ఆర్థికాభివృద్ధి లోనూ, సామాజిక సమానత్వం సాధించడం లోనూ ఈ రంగం కీలకమైందని. పెద్ద పరిశ్రమలు ఇవ్వలేని స్థానిక ఉపాధిని చిన్న పరిశ్రమలు అందిస్తున్నాయి. సమాజంలో స్థిరత్వం, ఆర్థిక సమతౌల్యం వీటి ద్వారానే సాధ్యమవుతుంది. అందువల్ల చిన్న పరిశ్రమల అభివృద్ధి జాతీయాభివృద్ధికి అనివార్యమైన భాగమని ఈ రోజు మనందరికీ గుర్తు చేస్తుంది. పరిశ్రమాధారుల సృజనాత్మకత, శ్రమ శక్తికి ప్రభుత్వ మద్దతు లభిస్తేనే ఆత్మ నిర్భర భారత్ స్వప్నం సాకారం అవుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరచి భారత దేశాన్ని ప్రపంచ పరిశ్రమల పటంలో శక్తివంతమైన స్థానంలో నిలపగల ప్రధాన అస్త్రం చిన్న పరిశ్రమలేనని ఈ దినం మనకు సంకల్పాన్ని కలిగిస్తుంది.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143